بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 07.09.2018 (Telugu)**

**ఇది పూర్తిగా ఆధ్యాత్మిక సభ అని ప్రతి ఒక్కరు మంచిగా గుర్తుంచుకోవలెను, మనము దైవభీతిలో ముందడగు వేయుటకు, అల్లాహ్ తఆలాతో సంబంధము ఏర్పరచుకొనుటకు, ఇందులో ప్రగతి చెందుటకు ఈ సభ నిర్వహించబడును**

**తమ భావాలను అదుపులో పెట్టుకోవాలని నేను సేవకులకు లేదా అతిథ్యమిచువారికి సూచించుచున్నాను ఎట్టి పరిస్థితిలోనైనా అతిథికి సేవలందింవలెను, మృదు భాషలో మాట్లాడవలెను, వినమ్రత చూపవలెను, హృదయములో నిష్కాపరత కలిగించుకొనుటకు, తమ విద్యా, కర్మ, ఆధ్యాత్మిక స్థితిని మెరుగు పరచు కొనుటకు ఈ సభలో పాల్గొంటున్నారని వచ్చే అతిథులు సదా గుర్తుంచుకోవలెను, ఈ ఉద్ధేశముతో వచ్చినచో సేవకుల పట్ల ఎలాంటి వివాదము, ఫిర్యాదు తలెత్తదు**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 07.09.2018 తేదీన - (సభా ప్రాంగణము జర్మని) కార్ల్స్‌రూయె, జర్మనిలో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. నేటి నుంచి అహ్మదియ్య జమాఅత్ జర్మని వార్షిక సభ (జల్స సాలానా) మొదలగుచున్నది అల్‌హందులిల్లాహ్. మరో వార్షిక సభలో పాల్గొను అవకాశము అల్లాహ్ తఆలా మనకందించుచున్నాడు. వార్షిక సభ ఏమిటి? వార్షిక సభ ఉద్ధేశమును తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. ఈ సభ ఏదో ప్రాపంచిక జాతర కాదు. ఏదేని ప్రాపంచిక ఉద్దేశము కొరకు లేదా సంఖ్య ప్రదర్శన లేదా ప్రాపంచిక పలుకుబడి కొరకు ఇక్కడ సమావేశము కావడం లేదు. ఇక్కడికి వచ్చేవారు కేవలం అల్లాహ్ తఆలా కొరకు మాత్రమే రావలెను. తద్వారా ఒక వైపు వారు తమ విద్య, ఆధ్యాత్మిక దాహమును తీర్చుకొనువారు, తమ విద్య, ఆధ్యాత్మికతను పెంచుకొనువారై వుండవలెను. రెండవ వైపు అల్లాహ్ తఆలా దాసుల హక్కులు కూడ చెల్లించువారై వుండవలెను. సభలో పాల్గొనుటకు ఇక్కడికి కొందరు వస్తారు కాని మిత్రులను కలవడం, కొన్ని ముచ్చట్లు మాట్లాడుకోవడం తప్ప ఏమియును పొందరని నేను చాలా విచారముతో తెలుపుచున్నాను. ఇటువంటి వారు కొన్ని సమస్యలు కూడ సృష్టిస్తారు. నవయువకులు, పిల్లలు తప్పుదారి పట్టుటకు కూడ కారకులగుతారు. కొందరు అతి నీచమైన పనులు కూడ చేస్తారు. మమ్ములను ఎవరు చూడడం లేదని భావిస్తారు. అల్లాహ్ తఆలా మనలను ఎల్లప్పుడు చూస్తున్నాడని మనము సదా గుర్తుంచుకోవలెను. నేను చెప్పదచలిన మొట్ట మొదటి విషయమేమనగా ఇది పూర్తిగా ఆధ్యాత్మిక సభ అని ప్రతి ఒక్కరు మంచిగా గుర్తుంచుకోవలెను, మనము నిష్కాపరతలో ముందడగు వేయుటకు, అల్లాహ్ తఆలాతో సంబంధము ఏర్పరచుకొనుటకు, ఇందులో ప్రగతి చెందుటకు ఈ సభ నిర్వహించబడును. సభ లక్ష్యము, ఉద్ధేశము నిష్కాపరత అని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తెలిపిరి. నిష్కాపరత గురించి జమాఅత్‌ను ఉపదేశించుచు వారిట్లనిరి. నిస్కాపరత ప్రతి దానికి మూలము. నిష్కాపరత అనగా అతి చిన్న చిన్న పాపము నుండి దూరముండుట. దుష్టత్వ అనుమానమున్న విషయమును కూడ వీడుట నిష్కాపరత అనబడును. హుజూరె అన్వర్ ఇట్లనిరి. అతి చిన్న చిన్న పాపము నుండి దూరముండుటకు ప్రయత్నించుచున్నారా, దుష్టత్వ అనుమానమున్న విషయము నుండి కూడ తప్పించుకొనుటకు ప్రయత్నించుచున్నారా? ఇప్పుడు ప్రతి ఒక్కరు ఆత్మ పరిశీలన చేసుకోవలెను. ఉపన్యాసములు వినుట, తాత్కాలిక ఉద్రేకము చూపుట, నినాదాలు చేయుట నిరర్థకం.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. విష లేదా ఔషధ ప్రభావము వెంటనే శరీరముపై పడునట్లే నిష్కాపరత ప్రభావము నిష్కాపరునిపై ఇహలోకములోనే మొదలగును. హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఒక వ్యక్తి

నిష్కాపరతను పాటించినను దాని ప్రభావము బహిర్గతము కాకపోవడం అసాధ్యము. నిష్కాపరతను పాటించు వ్యక్తి పాపమునకు పాల్పడే అవకాశమే లేదు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. నేనీ విషయములను పదే పదే ఎందుకు చెప్పుచున్నాననగా ప్రపంచము నుండి అదృశ్యమైన నిజమైన జ్ఞానమును మరల ఈ జమాఅత్‌లో స్థాపించు ఉద్దేశముతోనే అల్లాహ్ తఆలా ఈ జమాఅత్‌ను స్థాపించెను. హుజూరె అన్వర్ ఇట్లనిరి. అల్లాహ్ తఆలా ఇష్టానుసారము నిష్కాపరత, పవిత్రతను స్థాపించుటకు ప్రయత్నించువారే సఫలమగుదురు. అతడే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దృష్టిలో స్వచ్ఛమైన అహ్మది, అతడే ఈ సభ ఉద్దేశమును నెరవేర్చువాడగును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. సభలో పాల్గొను ఇరు శ్రేణులు అనగా అతిథ్యమిచ్చువారు, అతిథులు ఈ ప్రమాణాల ప్రకారము తమ ఆత్మ పరిశీలన చేసుకోవలెను. వీరిద్దరిలో నిష్కాపరత వున్నప్పుడే ఈ విశిష్టతలు ఏర్పడును. కనుక ఇద్దరికి వారి బాధ్యతలు, కర్తవ్యముల గురించి కొన్ని సూచనలు నేను చేయదలచితిని. వీరిద్దరిలో ఈ విశిష్టతలు ఏర్పడినచో సభ వాతావరణము కూడ చాలా ఆహ్లాదకరంగా వుండును. సభకు వచ్చు లక్ష్యము కూడ నెరవేరును. తమలో ఈ విశిష్టతలు ఏర్పరచుకోవాలని మొదట నేను సేవకులు, ఆతిథ్యమిచ్చువారికి కొన్ని సూచనలు చేయదలచితిని. తమ భావాలను అదుపులో పెట్టుకోవాలని నేను సేవకులకు లేదా అతిథ్యమిచ్చువారికి సూచించు చున్నాను ఎట్టి పరిస్థితిలోనైనా అతిథికి సేవలందించవలెను, మృదు భాషలో మాట్లాడవలెను, వినమ్రత చూపవలెను.

ఇలాగే సేవకుల పరస్పర సంబంధము గలదు. అతిథుల కొరకు కూడ, పరస్పర సంప్రదింపులలో కూడ ప్రేమ, విధేయత, సోదరభావముండవలెను. పని చేయుచుండగా ఒకరు మరొకరిపై ఆగ్రహించినచో అతిథులపై దుష్ప్రభావము పడును. తమను తాము కొన్ని రోజుల సేవ కొరకు సమర్పించుకొన్నప్పుడు అతిథికి లేదా సేవకునికి బాధ కలగకుండా వ్యవహరించవలెను. ఎందుకనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులకు సేవ చేయుట చాలా గొప్ప సేవగా గుర్తించబడెను.

అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లనెను. قُوْلُوْا لِلنَّاسِ حُسْنًا (అల్‌బఖరహ్: 84) అనగా ప్రజలతో దయతో మాట్లాడుము. ప్రవర్తనల ప్రమాణమును స్థాపించుటకు అల్లాహ్ తఆలా ఈ విషయము తెలిపెను. ఒక విశ్వాసి ద్వారా సదా గొప్ప సత్ప్రవర్తనలు వెలువడవలెనని ఒక సాధారణ మార్గదర్శకము. సేవకులు తమను తాము సభలో పాల్గొనే అతిథుల సేవ కొరకు సమర్పించుకున్న ఈ ప్రత్యేక పరిస్థితులలో ఎవరైనా తప్పుగా లేదా దురుసుగా మాట్లాడినచో సేవకుడు అతనికి అతి వినయము, మంచి ప్రవర్తనలతో సమాధానమిచ్చాడని చూచినప్పుడు అతని ఈ ఆచరణాత్మక ఉదాహరణ అతనికి పొరపాటును గుర్తు చేసి ఆచరణాత్మకంగా చక్కదిద్దినట్లగును. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. త్రాసులో సత్ప్రవర్తనల కంటే బరువైన వస్తువు మరొకటి లేదు.

ప్రతి సేవకుడు గుర్తుంచుకోవలసిన, ఆచరించవలసిన మొదటి విషయము గొప్ప ప్రవర్తనలు. చూడండి ఎంత చౌక వ్యాపారమో. విధుల భారము లేదా ఫలానా వ్యక్తి తప్పుడు వ్యవహారము వలన నాకు కోపము వచ్చినదని ఎవరైనా అన్నచో మనము ఎల్లప్పుడు మన ప్రియతమ విధేయతార్హులైన హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శమును గమనించవలెను. ఎందుకనగా వారు మీ కొరకు ఆదర్శమని అల్లాహ్ తఆలా తెలిపెను. వారికి కలుగని బాధ ఏముండెను. వారికి అందని ఇబ్బంది ఏముండెను. అయినను నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కంటే ఎక్కువ హాస్యించే వ్యక్తిని మేము చూడలేదని అనుచరులు తెలిపిరి. మన యజమాని అయిన హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శము ఇట్లుండెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అతిథుల పట్ల ఉత్తమ పద్ధతిలో వ్యవహరించవలెనని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మనకు సూచించిన విషయమును కూడ ప్రతి సేవకుడు ఎల్లప్పుడు గుర్తుంచుకోవలెను.

వారిట్లనిరి. అతిథి మనసు అద్దమును పోలియుండును. చిన్న కుదుపుతో అది పగిలిపోవును. అతిథులకు సేవలందించు వారికి సాధారణ సూచనలిచ్చుచు వారిట్లనిరి. చూడండి! చాలా మంది అతిథులు వచ్చారు. వారిలో కొందరు మీకు తెలిసినవారున్నారు మరికొందరు మీకు తెలియదు. కనుక అందరు గొప్పవారని అందరిని మర్యాదగా చూడండి. అతిథుల అతిథ్యములో ఎలాంటి విభేదాలు వుండకూడదు. తెలిసిన వారికి మంచిగా సేవలందించి తెలియని వారిని వదిలియడం లేక ముఖము మాడ్చుకొని కలుసుట సమంజసము కాదు. కనుక ఈ కోణములో కూడ తమ బాధ్యతను గుర్తించగలరు. జమాఅతేతర అతిథులు కూడ వస్తారు. సభలో పాల్గొంటున్న ప్రతి సేవకుడు, ప్రతి అహ్మది ఇస్లాం అందమైన బోధనను ఆచరణలో ప్రదర్శించి ప్రచారమునకు కారకుడు కావలెను.

ఈ విధముగా తామందరు ఒక మౌన ప్రచారము చేయుచున్నారు. పాల్గొను వారు కూడ, విధులు నిర్వహించు వారు కూడ. తన విభాగము చాలా ముఖ్యమైనదని ప్రతి విభాగ సేవకుడు భావించవలెను. ట్రాఫిక్ కంట్రోల్ పని లేదా పార్కింగ్ విభాగము, రిజిస్ట్రేషన్, స్కానింగ్ విభాగము లేదా అన్నం వండుట లేదా తినిపించుట, పరిశుభ్రత, పారిశుద్ధ విభాగము లేదా క్రమశిక్షణ విభాగము, ప్రతి విభాగము అతిథులకు సేవలందించడంతో పాటు మౌన ప్రచారము కూడ చేయుచుండును. కనుక తమ విధుల ఈ ప్రాముఖ్యతను కూడ గుర్తించండి. క్రమశిక్షణలో కూడ ముఖమును గంభీరముగా చూపితేనే ప్రభావము పడునని భావించుట సరికాదు. ఇంగ్లాండ్ సభ సందర్భమున బాలికలు చిరునవ్వుతో క్రమశిక్షణను ఏర్పాటు చేసినారు. ఇదే విధముగా భోజన సమయములో దృష్టి సారించగలరు. ఎవరైనా తమ ఇబ్బంది అనగా అనారోగ్యము లేదా బాలింత ఏడ్చుచున్నందున సమయము దాటిన తరువాత భోజనశాలకు వచ్చినచో మంచిగా ప్రవర్తించగలరు. సాధ్యమైనంత వరకు వారికి సహాయము చేయవలెను. చేయలేని పరిస్థితిలో నిదానంగా, చిరునవ్వుతో సమాధానమివ్వగలరు. స్త్రీ, పురుషుల స్నాన గదుల వద్ద కూడ పరిశుభ్రతకు మంచి ఏర్పాట్లు వుండవలెను.

హృదయములో నిష్కాపరత కలిగించుకొనుటకు, తమ విద్యా, కర్మ, ఆధ్యాత్మిక స్థితిని మెరుగుపరచుకొనుటకు ఈ సభలో పాల్గొంటున్నారని వచ్చే అతిథులు సదా గుర్తుంచుకోవలెను, ఈ ఉద్దేశముతో వచ్చినచో సేవకుల పట్ల ఎలాంటి వివాదము, ఫిర్యాదు ఏర్పడదు.

ఒక రకంగా తాము అతిథులము, మరో రకంగా తాము సేవకులమని జర్మని దేశ అతిథులు గుర్తుంచుకోవలెను. విదేశాల నుండి వచ్చిన అతిథుల కొరకు వారు త్యాగమివ్వవలెను. కూర్చొనుటకు స్థలమివ్వవలెను. బోజనశాలలో స్థలము లేకున్నచో అక్కడ ఇతరులకు అవకాశమివ్వవలెను. మరో రకమైన అవసరమున్నా వారికి సహాయమందించుట మీరందరి కర్తవ్యము. అహ్మదియేతర అతిథికి ప్రతి అహ్మది తమ పుణ్య ఉదాహరణ చూపవలెను. మీరందరి ఉదాహరణలను చూచినప్పుడే ఇతరులకు ఇస్లామీయ సమాజ అందమైన దృశ్యములు కనిపించును. ప్రతి అహ్మది విధేయత, వినమ్రత, దయ, ప్రేమ, సోదరభావముతో పరస్పరం వ్యవహరించుచు ఆదర్శముగా నిలిచినప్పుడే ఆయా దృశ్యములు ఇతరులకు కనిపించును.

విరామ సమయములలోనే బాజారులకు వెళ్ళవలెను. కొన్ని సార్లు మేము వెళ్ళాలి, మాకు ఆకలవుతుందని కొందరు మొండిగా వ్యవహరిస్తారు, ఇటువంటి వారి కొరకు అతిథ్య విభాగము ఏర్పాట్లు చేయవలెను. స్త్రీల బాజారులో కూడ పురుషుల బాజారులో కూడ సభ పవిత్రత, గౌరవమును దృష్టియందుంచుకోవలెను. قُوْلُوْا لِلنَّاسِ حُسْنًا అను పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశమును నేనింతకు ముందే చెప్పినాను. ఇది కేవలం సేవకులకు మాత్రమే కాదు, ప్రతి ముస్లిం కొరకు. ప్రతి అహ్మది ప్రత్యేకంగా దీనిని గుర్తుంచుకోవలెను.

కనుక పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశానుసారము మంచి ప్రవర్తనలతో వ్యవహరించండి. పాల్గొను ప్రతి ఒక్కరి కొరకు ఈ పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశము గలదు. సభా కార్యక్రమాలు జరుగుచున్న సమయములలో అనివార్య

ఇబ్బంది ఏర్పడి తప్ప సభా కార్యక్రమాలను వీడి వెళ్ళకూడదు. ప్రతి ఉపన్యాసములో ప్రతి అహ్మది కొరకు అతని జీవితమును చక్కదిద్దుటకు ఏదో ఒక విషయము లభించును. ఇదే విధంగా సభా సమయములలో, తరువాత అటు ఇటు తిరుగుచు కూడ ఈ రోజులలో దైవ స్మరణ, దురూద్, ఇస్తిగ్ఫార్ చదువుచుండండి. ప్రతి ఒక్కరి వ్యక్తిగత పరిస్థితులు మెరుగుపడుటకు కూడ ఇది కారణమగును. జమాఅత్ పరిస్థితులు కూడ మెరుగుపడవచ్చును. ముస్లిం సమాజము ఏ పరిస్థితులను ఎదుర్కొంటున్నదో, అవి మెరుగుపడుటకు కూడ ప్రార్థన చేయగలరు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దురూద్, సలాం పంపుట, ఇస్లాం అభివృద్ధి కొరకు దుఆ చేయుట అహ్మదీయుల చాలా పెద్ద కర్తవ్యము. ఈ దేశములకు వచ్చి తమ ఇహలోక కోరికలను పూర్తి చేసుకొనువారు మాత్రమే కాకూడదు. ఒక పవిత్ర మార్పు తమలో పుట్టించుకొనుటకు ప్రయత్నించవలెను. దురూద్‌తో పాటు అనుక్షణం దైవ స్మరణ చేయగలరు. ఈ సభ ఉద్దేశమును పూర్తి చేయువారిగా, దీని శుభముల నుండి భాగము పొందువారిగా చేయుటకు అల్లాహ్ తఆలాతో దుఆ చేయగలరు. అల్లాహ్ తఆలా తమ పిల్లలను, భర్తలను సదా ధర్మమును ఆచరించేవారిగా చేయుటకు, ధర్మము నుండి దూరము చేయు ప్రతి ఆపద నుండి వారిని రక్షించుటకు, సత్పథమును ఆచరించుటకు దుఆ చేయగలరు. ఈ రోజులలో ప్రత్యేకంగా అనంతరం కూడ తప్పక సామూహిక నమాజ్‌ను పాటించగలరు. ఇక్కడ బస చేసేవారు ఫజ్ర్ నమాజ్‌లో తప్పక పాల్గొనండి. ప్రతి ఒక్కరిని అల్లాహ్ తఆలా తమ ప్రీతి ప్రకారము నడుచుకొనుటకు అనుగ్రహించుగాక! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌లో పాల్గొను స్ఫూర్తిని అర్థము చేసుకొని, దాని హక్కు చెల్లించుటకు అనుగ్రహించుగాక!

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. మన జమాఅత్ నిష్ఠాపరతను పాటించనంత వరకు మోక్షము పొందలేరు. అల్లాహ్ తఆలా రక్షించదు. మరల వారిట్లనిరి. గృహమును దైవ స్మరణతో పూరించండి. అల్లాహ్ తఆలా మిమ్ములను కరుణించుటకు దాన ధర్మములు చేసి, పాపముల నుండి దూరముండండి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఆశయము మేరకు మనము జీవితము గడుపువారమగుదుము గాక! సభా శుభములను పొందువారమగుము గాక! సభలో పాల్గొను వారి కొరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసిన దుఆల నుండి ఈ రోజులలో కూడ భాగము పొందువారమగుదుము గాక! తరువాత కూడ వాటికి మనము వారసులగుదము గాక! అల్లాహ్ తఆలా మనకు సదా సత్కార్యములను అనుగ్రహించుగాక!

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

.................................................................

.................................................................

.................................................................